13

# అహజ్యా

# దేవుని అవమానపరచుట

*మూల వాక్యము: 1 రాజులు 22:51-53; 2 రాజులు 1*

దాదాపు రెండు సంవత్సరాల క్రిందట, అనేక సంవత్సరాలుగా నేను, నా భార్య ఎరిగిన ఒక క్రైస్తవ స్త్రీ భయంకరమైన కారు యాక్సిడెంట్‌లో శరీరపు దిగువ భాగపు అంగములను కోల్పోయినది. భుజాలు క్రిందనుండి పక్షవాయువు వచ్చినట్టయినందున నోటి పండ్లతో చక్రాల బండి నడిపించడమే ఆమె గృహమైయుంది. ఆమె భర్త సంఘ పెద్దలలో నమ్మకంగా పని చేసినవారిలో ఒకడు; ఆమె పిల్లలు యోగ్య ప్రవర్తనగలవారై లోబడియుంటారు. తన కుటుంబంతో సాధారణ జీవితాన్ని గడుపుతూ, సంతోషించే పలు సంవత్సరాలుంటాయని నమ్మడానికి ప్రతి హేతువూ ఉంది. ఏదియెలాగున్నా, ఒక్క రోజులోనే తటాలున తన జీవితం, తన కుటుంబ సభ్యుల జీవితం మారిపోయింది.

విపత్తు అనే క్రూరమైన చేతితో మనం ఒక మూలకు నెట్టివేయబడినప్పుడు, జీవితాన్ని గూర్చి ఎక్కువగా తెలిసికొంటాం, మనలను గూర్చి మనం యింకా బాగా తెలిసికొంటాం. అంతా తిరిగి మరలా ప్రారంభించవలసి వచ్చిన విపత్తును నీవెప్పుడైనా అనుభవించావా? లేకుంటే, ఆలాటి ఒక ప్రయాసను ఊహించ ప్రయత్నించు.

పాడుచేయు రోగము నీ జీవితంలోనికి వచ్చిందనుకో. దాన్ని నీవు ఎదురుచూడలేదు, తప్పక అదంటే నీకు యిష్టం లేదు. నీ జీవితమంతటిని ప్లాన్ చేసికొన్నావ్. నీవు భవిష్యత్తును చూస్తున్నావ్, అందులో నీవు ఏమి చేయబోతున్నావో నీకు తెలుసు. అప్పుడు, ఎక్కడో ఒక చోటనుండి విపత్తు ఒకటి వచ్చి కొట్టి నీ జీవితం మీద పరుగులిడింది. నీవు నలుగ గొట్టబడి ఎల్లికలుగా పండుకున్నావు. నీ ప్లానులన్నీ కిటికీలో గుండ బయటికి పారవేయబడవలసి వచ్చింది. తటాలున, కీడు కలిగించే ఒక్క దెబ్బతో, జీవితంలోని నీ అభివృద్ధి ఏమీ లేనట్టు అయ్యింది. ప్రశస్తమైన ప్రతి ప్లానును నీవు రద్దు చేసికొని మరల ఆరంభింపవలసి వచ్చింది. నీకు ఏమీ లేదు, భవిష్యత్తు విషయంలో నీకు ఏ నిరీక్షణా లేదు. ఇంతకు ముందు ఎన్నడూ లేనట్టు, దేవుని చేతిలో నీవున్నట్టు నీవు గుర్తించావు.

నీవు ఏమి చేస్తావ్? ఆలాటి అనుభవంలోనుండి నీవు ఏమి నేర్చుకుంటావ్? ఇక్కడనుండి నీవు మరెక్కడికి వెళ్లతావ్?

మొదటిగా, జీవితమంతా నీవు నూతనమైన దృక్పథముతో చూస్తావ్. గతంలో నీవెన్నడు అలా చూడకపోయి ఉండవచ్చు. మునిగిపోయే నష్టాన్ని ఎదుర్కొని – నిత్యత్వాన్ని కనులతో తిలకించే అనుభవం – జీవితాన్ని సరిగా అంచనా వేయడానికిని సరిగా

జీవించడానికిని సహాయపడుతుంది. అలాటి క్లిష్ట పరిస్థితులలో పొందాలని పరుగులెత్తే అనేక జీవితపు కొంగులు కనీసం పటంలోనికి కూడా ప్రవేశించవు. అవి ముఖ్యము కానేకావు. వెళ్లుతూ గుర్తించడానికి కూడ అవి పాత్రమైనవి కావు. నీ మనస్సు జీవితపు దీవెనలలోను, నిజంగా ఏవి ఎన్నికైనవో ఆ సవ్వాలుల గుండా దూసుకుపోతుంది: దేవుడు, కుటుంబము, ఆరోగ్యము, ఎదుగుటకు సమయము, సేవించుటకు సమయము, దేవుని ఎదుర్కొనుటకు సిద్ధపాటు అనేవాటిలో పయనిస్తుంది.

రెండవది, నీవు జీవితాన్ని తేటగా చూస్తున్నావు – దాని నిజమైన విలువ, దాని నిజ ఉద్దేశం, మరియు దేవునితో దాని సంబంధం (గ్రహిస్తున్నావు). లోతైన అనేక తీర్మానాలు నీ మనస్సుకు వచ్చియుండవచ్చు. "నీవు నన్ను బ్రతుకనిస్తే, నేటినుండి నా జీవితంలో, దేవా, నిన్నే నేను మొదటిగా నిలుపుకుంటా" అనే వాగ్దానాలవంటివి నీవు చేయ తలపెట్టవచ్చు. నీవు ఎంత కృతజ్ఞత కలిగియుండవలసిందో, లేక ఎంతగా నీవు సమర్పించుకొని ఉండవలసిందో అనేవాటిని నీవు చూడవచ్చు.

మూడవది, నీ జీవితంలో మిగిలింది అంతా కలిపి "ఒకటినుండి" ఆరంభించావు. నీవు సరిగా ఆలోచించినట్టయితే, నీవు దేవునితో ప్రారంభించావు. ప్రార్థన నీకు సాధారణమౌతుంది. నీవు ఆసక్తితోను, కొనసాగింపుతోను, నీ ప్రార్థనయందు ప్రత్యేకించిన విషయముంటుంది. తరువాత నీవు యితర ముఖ్యమైన విషయాల తట్టు తిరుగుతావు. నీ దేహాన్ని తిరిగి కట్టనారంభించావు; వీలైతే, నీ కుటుంబంలో ఒక క్రొత్త స్థలాన్ని కనుగొంటావ్; సంఘ సభ్యునిగా సేవకుని స్థానాన్ని వెదకుతుంటావు; తిరిగి నీవు ఆరంభించడంతో సమాజంలో నీ చోటుకొరకు చూస్తావ్.

విపత్కరమైన అనుభవాలు మన వ్యక్తిత్వపు అంతరంగ భాగాలుకు సహితం మనలను కదిలించివేసి, జీవితానికి సరియైన విధానాన్ని తీసికొనేలా ఆశను మనలో పుట్టింపవచ్చు. అవి మనలను క్రిందికి దించి అంతరంగపు కూడిక స్థలంలో ఉంచి, దేవునితో రహస్యంగా మాట్లాడుకొనడానికి ఏర్పాటు గావించవచ్చు. ఇతరమైన ప్రతిదీ, యితరమైన ప్రతి ఒక్కరిని తొలిగించి, అది దేవుడు మనమే అయ్యుండేలా చేయవచ్చు.

నిత్యత్వపు అంచుకు ఈ విధమైన ప్రయాణం ఎవనినైనా అతనిని లేక ఆమెను ఇంద్రియముల బోధకు తెచ్చి జీవితం యొక్క పవిత్రమైన భక్తిగల దిశకు ఒకని చేర్చుతుందని మనం తలంచవచ్చు, కాని యిది పరిస్థితి కాదు. మనకు ఆశ్చర్యం కలిగించేలా, కొందరు జీవితంచే సదును చేయబడి, అటు తరువాత వారు తమ దుష్టత్వంలో కొనసాగుతూ, మరణానికి జోగిపోయే మహా విపత్తునుండి ఏమియు నేర్చుకొననివారుగా ఉండిపోతారు.

ఇశ్రాయేలు యొక్క ఎనిమిదవ రాజైన అహజ్యా ఆపదనుండి ఏమియు నేర్చుకొనని వాడైనట్టు ప్రత్యేకంగా కన్పిస్తాడు. రాజుగా అహాబుకు వారసులైన యిద్దరు కుమారులలో యితడొకడు. యూదాలో యెహోషాపాతు ఏలుబడిలో పదిహేడవ సంవత్సరమందు ఇతడు తన ఏలుబడిని ఆరంభించాడు. క్రీ.పూ. 853నుండి 852వరకు, రెండు సంవత్సరాలలోని భాగాలలో, కేవలం కొద్ది కాలమే అతడు సింహాసనం మీద కూర్చున్నాడు.

ఈ రాజు అతని పాపమునుబట్టి బాగుగా తెలియబడినాడు. యితనిని గూర్చి ఏ ఒక్క మంచి సంగతియు లేఖనములలో ప్రస్తావించలేదు:

> ఇతడు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించి, తన తలిదండ్రులిద్దరి ప్రవర్తనను, ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైన నెబాతు కుమారుడైన యరోబాము ప్రవర్తనను అనుసరించి ప్రవర్తించుచు వచ్చెను (22:52).

అహజ్యా యొక్క దుష్టత్వాన్ని పరిశుద్ధాత్మ మూడు ప్రయోగాలలో వర్ణించాడు. మొదటిది, అతడు తన "తండ్రి మార్గములో" నడిచినట్టు తెలియజేయబడింది. అంటే, అతడు యెహోవా ఆరాధనను అలక్ష్యంచేసి బయలు ఆరాధనను అనుమతించాడనే అర్థం కావచ్చు. కఠినత్వంతోను, క్రూరత్వంతోను ఏలుబడి చేసి, ప్రవక్తలను హింసించుటకు అనుమతించాడనే అర్థం కావచ్చు. అహాబుకు ఈ లక్షణాలున్నాయి, అహజ్యా అతని మార్గంలో నడిచాడు.

రెండవది, "అతడు తన తల్లి మార్గంలో" నడిచాడు. ఈ ప్రయోగాన్ని జాగ్రత్తగా చూడు. "తన తల్లి మార్గములో" నడిచెను అని లేఖనంలో ప్రత్యేకించి చెప్పబడినది ఈ ఒక్కసారే. దుష్టురాలైన తల్లికి అతడు బలహీనుడైన కుమారుడు. అతని తల్లి అతనిని తన మతంలోనికి మార్చుకొంది. బయలును సేవించుతూ దాన్ని ఆరాధించుతూ తన తల్లి యొక్క కోర్కెను అతడు సజీవంగా నిలబెట్టాడు. ఫినీకేయుల కామ విలాసపు మతాచార పద్ధతిని ఇశ్రాయేలులో పోషించాడు, బొత్తిగా అవినీతితో కూడినదియు, ఊహించ గలిగినంత హీనస్థితికి దించగల మతమైయుంది.

మూడవది, అతడు "యరోబాము మార్గములో" నడిచాడు – దానులోను, బేతేలులోను దూడ ఆరాధనను పోషించడంతో యిలా చేశాడు (1 రాజులు 22:52). యరోబామును అనుసరించడమే చాలినంత కేవలం. అయితే పాప భరితులైన మరో యిద్దరి మాదిరులను అనుసరించడంవలన అహజ్యా ప్రత్యేకించి దుష్టుడైయున్నాడు. పది గీతలున్న దుష్టత్వపు స్కేలుపై, అహజ్యా తొమ్మిదో పదో అయ్యుంటాడు. అతడు అతి నీచులలో అతి నీచుడు.

బయలు దేవతా భక్తుడుగా, తన తండ్రియైన అహాబును మించి అతడు దుష్టత్వంలో ముందుకు వెళ్లాడు. ఏలీయాను వ్యతిరేకించిన తన తండ్రియొద్దనుండి నీతిని నేర్చుకొని యుండవలసింది, కాని అతడు నేర్చుకోలేదు. అతడు దృఢమైన, సిగ్గుమాలిన విగ్రహారాధికుడు. యెహోవా అంటే అతనికి ఏ అర్థం లేదు; బయలు అతని దేవత. ప్రతి ఒక్కని ఎదుట బయలుకు తన భక్తిని ప్రదర్శించాడు. అతడు దేవుని హెచ్చరికలను తృణీకరించాడు, దేవుని చిత్తానికి తన అవిధేయతను డాంభికంగా ప్రదర్శించాడు.

అహజ్యా సింహాసనానికి వచ్చిన తోడనే, విపత్తు ఎదురైంది. పాపము టైమ్‌బాంబై యుండి కాలక్రమంలో స్వనాశనం తెస్తుందనే విషయమై మనం ఆశ్చర్యపడనక్కరలేదు. ఒకడు పాపం చేసినప్పుడు జయమొందడు. అతని పాపమునుబట్టి అటు రాజకీయంగాను, యిటు వ్యక్తిగతంగాను అహజ్యా అత్యధికములైన ఆటంకాలను ఎదుర్కొన్నాడు.

అతని రాజకీయ నష్టానికి సంబంధించి, లేఖనాల్లో రెండు సంగతులు ప్రస్తావించ బడ్డాయి. ఎసోన్గెబెరులో అహజ్యా యెహోషాపాతుతో కలిసి ఓడ నిర్మాణ కార్యక్రమాన్ని

కొనసాగించాడు దేవుడు దానిని నాశనం చేశాడు (2 దినవృత్తాంతములు 20:37). అహాబు మరణమైనప్పుడు, వారు ఇశ్రాయేలుకు యివ్వవలసిన పన్నును మానివేశారు (2 రాజులు 1:1; 3:4). ఒమ్రీ మోయాబీయులను జయించి ఇశ్రాయేలుకు కప్పమిచ్చు వారినిగా అతడు వారిని చేశాడు. తన ఏలుబడి కాలంలో అహాబు మోయాబీయులను ఆలాగే లోబరచుకొనియున్నాడు. అహాబు యుద్ధ భూమిలో చంపబడినప్పుడు, మోయాబీయులు తిరుగుబాటు చేశారు. ఇశ్రాయేలు రాజు యొక్క మరణం మోయాబు రాజైన మేషాను బలపరచింది. మోయాబీయుల రాయి మేషా తిరుగుబాటును గూర్చి అతని సొంత మాటల్లో చెబుతుంది.[1] బలీయమైన రాజు యొక్క మరణము పాత నిబంధన కాలంలో తమ్మును అణచినవానిని త్రోసివేసేదిగా ఉండేది. “నలభై సంవత్సరాలు” కొనసాగిన ఇశ్రాయేలు అణచివేతను మోయాబు రాజు విజయవంతంగా త్రోసిపుచ్చాడు. క్రొత్తగా వచ్చిన రాజుకు ముందున్న రాజుకున్నంత పటిష్టత సామర్థ్యము ఉండదని నమ్మేవారు. గనుక వారు ఈ సమయాన్ని తిరుగుబాటు చేయ తీసికొంటారు. రాజ్యాన్ని నడిపించడంలో నూతన రాజు యొక్క బలహీనతను, అనుభవంలేమిని అవకాశంగా తీసికొన నిరీక్షిస్తుంటారు. అహాబు మరణము కాగా యిది మోయాబుకు జరిగి యుండవచ్చు. అణచివేతను మేషా తిప్పికొట్టాడు. దీనితో అహజ్యా కప్పము పుచ్చు కొనడంలో గొప్ప నష్టాన్ని అనుభవించాడు.

మరో గొప్ప నష్టం – వ్యక్తిగతమయ్యింది – అహజ్యాకు కలిగింది. అహజ్యా తన మేడగది కిటికీనుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. మేడ పై గదిలోనుండి అతడు దిగుతూ ఎలాగో కిటికీలోనుండి పడినట్టు చరిత్రకారుడైన జోసీఫస్ అంటాడు.[2] అతని గాయం తీవ్రమయ్యింది అతడు తన పడక మీదనుండి కదలలేక ఉండిపోయాడు.

మూడు పెద్ద నష్టాలను గూర్చి మనం ఆలోచింపవచ్చు – ఓడ నిర్మాణంలో అతడు నష్టపోయాడు, మోయాబీయుల విజయవంతమైన తిరుగుబాటు, అహజ్యా యొక్క భౌతికమైన గాయం మరియు వేదనతో అతడు పడకకు పరిమితియైయుండడం – యివన్నియు కలిపి రాజును మారుమనస్సుకు తేవలసియుండింది. అతడు ఎలా విపత్తుకు గురి అయ్యాడో మనం చదివినప్పుడు, “అహజ్యా యిప్పుడు దేవునియొద్దకు తిరుగవచ్చు. అతడు తన జీవితానికి సరియైన వెలకట్టి సరియైన ప్రాధాన్యతలతో జీవితాన్ని తిరిగి నిశ్చయంగా ప్రారంభిస్తాడని” మనం తీర్మానించవచ్చు. అలా జరుగలేదు! దేవుని వైపు మరలేదానికి బదులు, అతడు దేవుని అవమానపరచాడు! ధైర్యంగాను, స్పష్టముగా గోచరించినట్లుగాను అతడు దేవుని అమర్యాదగా చూచాడు.

అహజ్యా జీవిత అంతానికి సమీపంలో దేవుని అవమానపరచడమే కాదు; అతని జీవితంలోని అనేక సంవత్సరాలు అది అభ్యాసంగా అతడు చేశాడు. దాని సమీపానికి సహితం మనం రాకుండ చూచుకొనునట్లు అతడు ఎలా చేశాడో చూద్దాం!

## దేవుని అలక్ష్యం చేయుటవలన

మొదటిగా, ఆయనను అలక్ష్యం చేయడంవలన అహజ్యా దేవుని అవమానపరచాడు. అన్య దేవతలకు మిషినెరీలైన అహాబు, యెజెబెలులకు అహజ్యా కుమారుడైయుండినప్పటికి,

అద్వితీయ సత్య దేవుడైన యెహోవాను గూర్చి తెలిసికొనడానికి అహజ్యాకు నిశ్చయంగా అనేక అవకాశాలు యివ్వబడ్డాయి. ఎట్టి సందేహానికిని తావులేనట్టుగా దేవునియొక్క నిజత్వాన్ని బయలు యొక్క బూటకాన్ని కర్మెలు పర్వతంమీద ఏలీయా ప్రదర్శించినప్పుడు అహజ్యా అక్కడ ఉండియుండవచ్చు (1 రాజులు 18). అతడు అక్కడ హాజరు కాకపోయినా అక్కడ ఏమి సంభవించిందో ప్రతి వివరాన్ని అతడు వినియుండవచ్చు. దేవుని నిజత్వం యొక్క రుజువు అతని ముందు ఉంచబడింది. సత్యము అతనికి వెల్లడిచేయబడింది. కొంత కారణాన్నిబట్టి, అహాబు, యెజెబెలుల ఒత్తిడివలన, రుజువుకు ఏ విధమైన మనస్సు పెట్టకుండ బయలుకు ఆరాధించ అతడు వెళ్లియుండవచ్చు. విశ్వంలోనే మహా గొప్ప సత్యం దేవుడు అనే ఆయన లేడన్నట్టు దాటిపోయి వేరేదాన్ని ఎన్నుకొనడంలో గుప్తమైయున్న దాన్ని ఆలోచించు!

లేఖనాల్లో అహజ్యా తొలిసారిగా దుష్టుడనే వాస్తవం చిత్రించబడింది. ఈ సమయంలో సహితం, అతడు దేవుని అలక్ష్యం చేసి తన సొంత రూల్సు ప్రకారం నడిచాడు. యూదా రాజైన యెహోషాపాతుతో అతడు ఓడ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినా, దేవుని గూర్చిన ఒక్క ఆలోచన లేకుండగనే లేఖనాలు సూచించిన మేరకు అతడు ఆ ప్రయాసను సాగించాడు. దేవుడు లేనట్టు అతడు జీవించాడు, పని చేశాడు.

> ఇది యయిన తరువాత యూదా రాజైన యెహోషాపాతు మిక్కిలి దుర్మార్గముగా ప్రవర్తించిన ఇశ్రాయేలు రాజైన అహజ్యాతో స్నేహము చేసెను. తర్షీషునకు పోదగిన ఓడలను చేయింపవలెనని యెహోషాపాతు అతనితో స్నేహము చేయగా వారు ఎసోన్గెబెరులో ఆ ఓడలను చేయించిరి. అప్పుడు మారేషావాడును దోదావాహు కుమారుడునగు ఎలీయెజెరు, "నీవు అహజ్యాతో స్నేహము చేసికొంటివి గనుక యెహోవా నీ పనులను భంగము చేయునని" యెహోషాపాతుమీద ప్రవచనమొకటి చెప్పెను. ఆ ఓడలు తర్షీషుకు వెళ్లజాలకుండ బద్దలైపోయెను (2 దినవృత్తాంతములు 20:35-37).

యెహోషాపాతు ఉత్తమమైన పక్షంలో ఉన్నవాడే. అహజ్యాతో ఉమ్మడి వ్యాపారం చేయకూడదన్న దానికంటె శ్రేష్ఠంగా ఎరిగినవాడే. దుష్టుడైన అహజ్యాతో తాను సంబంధం కలిగియున్నందున వారి నిర్మాణ కార్యక్రమం పతనమౌతుందనే సమాచారం అతనికి యివ్వడానికి దేవుడు ఎలీయెజరును పంపాడు. ప్రవక్త తనకు ఏమి తెలిపాడో యెహోషాపాతు అహజ్యాకు చెప్పియుంటాడా? నిశ్చయంగా మనకు తెలియదు, కాని తప్పక అతడు చెప్పియుంటాడు. సిరియాలోని రామద్గిలాదుమీద వెళ్లుటయా, మానుటయా కనుగొనబూనినప్పుడు, నిజమైన ప్రవక్తను పిలిపించాలని యెహోషాపాతు నిర్బంధించాడు (22:7). దేవుని యొద్దనుండి వచ్చిన ఈ హెచ్చరికను ప్రక్కకు నెట్టాడని మనకు తెలియదు. అహజ్యా అయితే దేవుడు లేకుండ జీవించడంలో కొనసాగాడు. దేవుని అలక్ష్యం చేయడంలో అహజ్యా స్థిరంగా నిలిచియుండగా, యెహోషాపాతు ఆ హెచ్చరికను అలక్ష్యం చేశాడు.

మరోసారి తన ఓడలను పంప యెహోషాపాతు ప్రయత్నించినట్టు 1 రాజుల వర్ణన సూచిస్తుంది. తనకు సహాయము చేయుమని అహజ్యా అడిగాడు, యెహోషాపాతు అందుకు

అంగీకరించలేదు. తన ఓడ నిర్మాణ కార్యక్రమం పతనమవ్వడం, మరియు దేవుని యొద్దనుండి వర్తమానం రావడంవలన యెహోషాపాతు పాఠం నేర్చుకున్నట్టున్నాడు – కాని అహజ్యా నేర్చుకోలేదు.

> ఆ కాలమందు ఎదోము దేశమునకు రాజు లేకపోయెను; ప్రధానియైన యొకడు రాజ్యపాలనము చేయుచుండెను. యెహోషాపాతు బంగారము తెచ్చుటకై ఓఫీరు దేశమునకు పోవుటకు తర్షీషు ఓడలను కట్టింపగా ఆ ఓడలు బయలుదేరక ఎసోన్గెబెరునొద్ద బద్దలైపోయెను. అహాబు కుమారుడైన అహజ్యా – నా సేవకులను నీ సేవకులతో కూడ ఓడలమీద పోనిమ్మని యెహోషాపాతు నడుగగా యెహోషాపాతు దానికి ఒప్పలేదు (22:47–49).

దేవునికి అవిధేయుడవ్వడంవలన కలిగిన ఫలితాన్ని చూచి యెహోషాపాతు మారుమనస్సు పొందినా, అహజ్యా పొందలేదని చాల తేటగా కన్పిస్తుంది. అహజ్యా భక్తిహీనుడు, యెహోవాయే లేడన్న భావంతో అతడు జీవించాడు. అతడు దేవుని పూర్ణంగా అలక్ష్యం చేశాడు.

సహజ సుందరమైన వ్యవసాయ భూమిగల మనుష్యుడొకడున్నాడు, దానిమీద అతడు మంచిగా జీవనం చేయగలుగుతున్నాడు. దాదాపు అతని కల నిజమే అయ్యింది. మంచి భార్యను ముగ్గురు అందమైన బిడ్డలను దేవుడు అతనికి ప్రసాదించాడు. అతని భార్య, పిల్లలు క్రైస్తవులయ్యారు గాని, అతడు కాలేదు. సమీపంలో ఉన్న సువార్తికుడు సువార్తను అతనికి వినిపింప ప్రయత్నిస్తున్నాడు, గాని అది అతనికి ఎక్కనంటుంది. క్రైస్తవుడవ్వడాన్ని గూర్చి సంభాషణ అయిపోయిన తరువాత, అతడు తన భుజాలను ఎగురవేసి, “నాకు యింటరెస్టు లేదు” అని అన్నాడు. దానితో కలతపరచబడిన సువార్తికుడు “అంటే నీకు పరలోకం వద్దంటున్నావా?” అని అడిగాడు. “అది నిజం, నాకు వద్దు” అని ఆ మనిషి బదులిచ్చాడు. కలతచెందిన సువార్తికుడు, “అంటే, నీవు నరకానికి వెళ్లగోరుతున్నావా?” అని అడిగాడు. “ఓ, లేదు, నేను నరకానికి వెళ్లదలచుకోలేదు” అని బదులిచ్చాడు. అందులో చిన్న నిరీక్షణను చూచిన సువార్తికుడు, “నాకు అర్థం కాలేదు. నీవు పరలోకానికి వెళ్లదలచుకోలేదు, నరకానికి వెళ్లదలచుకోలేదు. నీవు ఎక్కడికి వెళ్లగోరుతున్నావ్? నీవు ఎక్కడికో ఒక చోటికి వెళ్లాలి గదా?” అని అన్నాడు. “నేనెక్కడికి వెళ్లదలచుకోలా! నేను కేవలం నా పొలం మీద బ్రదుకుతాను, ఇక్కడ నా జీవితాన్ని ఎంజాయ్ చేస్తాను, నేను నా పని చూచుకుంటాను” అని ఆ మనిషి అన్నాడు.

విషాదకరంగా, అతని జవాబే అనేకమంది తీర్మానమైయుంది: అయిష్టంతో అతడు దేవుని నిరాకరించ కోరాడు, చుట్టుపట్ల దేవుడు లేడనే భావంతో అతడు జీవించ గోరతాడు. దేవుని పొలములో అతడు జీవింపగోరతాడు, ఆయన గాలిని అతడు పీల్చుకుంటాడు, ఆయన నీటిని త్రాగుతాడు, ఆయన అతనికి ప్రసాదించిన కుటుంబాన్ని అనుభవించాలనుకుంటాడు – అప్పుడు తన సృష్టికర్త, ఉపకారి గాలిలో అంతర్ధానమయ్యాడని నటనతో దేవుని నిరాకరిస్తాడు (అలక్ష్యం చేస్తాడు)!

నీవు అసలు లేవన్నట్టు యితరులు నిన్ను ట్రీట్ చేసినట్టయితే, అది నీకు అవమానకరము కాదా? దృష్టికి కేంద్రీకృతమైయుండాలని నీవు నిజంగానే కోరనవసరం లేదు, కాని కనీసం నీవు సజీవంగా ఉన్నావనే గుర్తింపయినా నీవు యిష్టపడతావు కదా?

మంచు సముద్రంలో, టైటానిక్ మునిగిపోక ముందు, హెచ్చరికలు పంపబడ్డాయి; కాని, ఏదో యొక కారణాన్నిబట్టి, అవి అలక్ష్యం చేయబడ్డాయి. వాటిని లక్ష్యం చేసి ఉండినట్టయితే, నాశనం కాకండ ఓడ రక్షింపబడి ఉండేదే. ఏదియెలాగున్నా, చావు బ్రతుకులకు సంబంధించిన హెచ్చరికలు ప్రాముఖ్యము కానివిగాను, సంబంధం లేనివిగాను (అసంగతమైనవిగాను) భావించబడ్డాయి. కొద్ది సమయంలోనే, తేలెడు మంచు దిబ్బచే టైటానిక్ బ్రద్దలు చేయబడడం అనేకమంది జనులు సముద్రపు అడుగు భాగంలో కాలం రాక ముందే మరణాన్ని చవి చూడడం తటస్థించింది.

అలక్ష్యం చేయబడడమంటే ఏమో మనలో అనేకులకు తెలుసు. నీ చుట్టునున్నవారికి ప్రాముఖ్యమైయున్న ఏదో సందేశం నీవద్ద ఉండియుండవచ్చు; అయితే వారు తొందర పడుతున్నందున, లేక ముందుగా ఒక పనిలో నిమగ్నమైయున్నందున, వారు నిన్ను లక్ష్యం చేయకపోవచ్చు. నీవు దాన్ని నమ్మలేకపోయావు. వారికి నీవు ఎలా సహాయపడి, వారికి జీవితాన్ని ఎలా సులభం చేయగలిగావో! ఈలాటి అనుభూతిని చెందుతూ దేవుని అలక్ష్యం చేసినయెడల ఆయన ఎలా ఫీలౌతాడో కొంతమట్టుకు మనం ఊహించవచ్చు.

ఆయన లేకుండ మనం బ్రదుకలేనట్టి – దేవుడు ఒక సత్యమైయున్నాడు, ఒక జీవియైయున్నాడు. ఆయన అత్యున్నతమైన నిజమైయున్నాడు. ఆయన ఒక్కడే సజీవుడైన దేవుడైయున్నాడు మరియు ఆయన సత్యమైయున్నాడు. అయితే యిది యోచింపవలసినంత విలువలేనిదైయున్నట్టు ప్రజలు తరచుగా ఆ సత్యాన్ని దాటి వెళ్లతారు. ఎంత దుఃఖకరమైనది! అది ఎంతగా వారిని బాధిస్తుంది, అది ఎంతగా దేవుని బాధిస్తుంది! ఈ మహా విశ్వాన్ని, నరుని సృజించినవాడు దేవుడు. జీవితంలో ప్రతి సెకండును ఆయన మనకు ప్రసాదించువాడైయున్నాడు. ఆయన ఆశీర్వాదమును కృపయు లేకుండ ఒక వ్రేలైనను మనం ఎత్తలేం. ఆయనను అలక్ష్యం చేసి, ఆయన ఉనికియే లేదన్నట్టు జీవించడం దేవుని భయంకరంగా అవమానించడమైయుంటుంది.

## దేవుని ఉపేక్షించడంవలన

రెండవది, ఆయనను ఉపేక్షించడంవలన అహజ్యా దేవుని అవమానపరచాడు. లేనివాడైనట్టు కేవలం ఆయనను చూడడం మాత్రమే కాదు, అతడు యింకా ముందుకు వెళ్లి తెలివి గలిగి ఆయనను నిరాకరించాడు, కావాలనే అతని మనస్సులోనుండి ఆయనను నెట్టివేశాడు. విగ్రహారాధనలోనికి చేసే ప్రయాణము సహజంగానే దేవుని అలక్ష్యం చేయడంతో ఆరంభమౌతుంది. అటు తరువాత ఆయనను ఉపేక్షించడం, చివరికి ఆయనకు బదులు వేరే ఏర్పాటు చేయడం జరుగుతుంది. మొదటి రెండు దశల క్రమం కొన్నిసార్లు మార్పుచేయబడవచ్చు, కాని అంతిమ ఫలితం మాత్రం దేవునికి బదులు మరోదాన్ని ఎల్లప్పుడు అంగీకరించడమే అయ్యుంటుంది.

అతడు కిటికీలోనుండి క్రిందపడి రోగియై (రమారమి పడమర నలభై మైళ్లు) తన గతిని తెలిసికొనడానికి ఫిలిష్తీయాకు – ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్దకు దూతలను అహజ్యా పంపాడు (2 రాజులు 1:2).[3] బయలు దేవతను ఆరాధించు అహజ్యా యెజెబెలుకు నిజమైన బిడ్డయై నిజ దేవుని ఎరుగని మితిమించిన అన్యుడై ఉన్నాడు.

వాస్తవానికి, దైవికమైన మూల వాక్యంలో అహజ్యాకు చోటు యివ్వడంలోని ప్రధాన కారణం ఏమంటే, తాను పొందిన గాయాన్ని గూర్చి అతడు తన దేవతను సంప్రదించడంలా కన్పిస్తుంది. తన బాధ, తన భవిష్యత్తును గూర్చి ఏమి చేయాలో తాను తీర్మానించుకొనడంలో అహజ్యా యొక్క నిజ స్వరూపాన్ని చూడ మనం అనుమతించబడ్డాం. అతని నిజ స్వరూపము బయలుపడింది. అంతర్గతంగా దాగియున్న అతని ఆలోచనలు బయటికి వచ్చాయి. దేవునితో తెగతెంపులు చేసికొన్న రాజుగా పరిశుద్ధాత్మ మనకు చూపాడు.

రాజు యొక్క గతి ఏమౌతుందో బయెల్జెబూబునొద్ద విచారించడానికి వెళ్లుతున్న కొద్దిమంది వర్తమానికులు మార్గంలో ఏలీయాను కలిసికొంటారు (2 రాజులు 1:3, 4). ఆ వర్తమానికులకు అంతరాయం కలిగించునట్లు అతడు దేవునిచే పంపబడ్డాడు. అహజ్యా బయెల్జెబూబునొద్ద విచారించబూనినందున అతడు మరణిస్తాడని ఏలీయా వారికి తెలిపాడు. తన ఔన్నత్యానికి అవమానం కలిగించే అహజ్యా చర్యను దేవుడు కొనసాగింపనియ్యబోవుట లేదు.

"ఇశ్రాయేలువారిలో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయైన బయెల్జెబూబు నొద్ద మీరు విచారింపబోవుచున్నారా? ..." అన్న ప్రశ్నతో ఏలీయా వారిని నిలిపివేశాడు (2 రాజులు 1:3బి). హెబ్రీలో రెండు వ్యతిరేక పదాలు ఉపయోగింపబడ్డాయి, అందునుబట్టి ప్రశ్న తీవ్రం చేయబడింది. బయెల్జెబూబుకు రాజు యిచ్చే ఆదరణ యెహోవా యొక్క ఉనికిని సంపూర్ణంగాను, బొత్తిగాను ఉపేక్షించినట్టు (కాదన్నట్టు) అయ్యింది. ఇతర దేశపు పూజారిని సంప్రదించడంలో, అహజ్యాకు సంబంధించినంతమట్టుకు, దేవుని స్వరం సంపూర్ణంగా నిశ్శబ్దం అయినట్టే. దేవుడు ఈ దేశంలో లేడు అని రాజు ప్రకటించాడు. ఈ వర్తమానికులను పంపడంలో అహజ్యా ఏమి చెప్పుతున్నాడో ఆలోచించితే ఒకని వెన్నెముకలోనుండి చలి ముంచుకొస్తూ, ఒకని మనస్సులో దుఃఖపు అల ముంచివేసుకొంటూ వస్తుంది.

సంవత్సరాల క్రిందట ఓక్లహోమా నగరులో చిన్న మీటింగ్ ఉంచినప్పుడు ఏమి సంభవించిందో ఆ సంఘటనను James Burton Coffman చెప్పాడు. సంవత్సరాల తరబడి ఆ సమాజంలో ఉంటూ క్రైస్తవుడు కాని ఒకని సందర్శించుమని అతడు కోరబడ్డాడట. Coffman అతని చూడవెళ్లాడు. క్రైస్తవుడుగా మార్పుచెందడాన్ని గూర్చి మాట్లాడ వచ్చినట్టు విన్న తరువాత అతడు యిలా అన్నాడట: "స్వయంగా యేసు క్రీస్తే నా యెదుట నిలబడి, క్రైస్తవ్యం యొక్క విశేషాలన్నీ నాతో చెప్పినా, ఆయన చెప్పదలచుకున్న దానంతటిని నేను నిరాకరిస్తాను." సంభాషణను బ్రదర్ Coffman త్వరగా ముగించి వెళ్లాడట. ఆ మనిషి ప్రభువైన యేసును అలక్ష్యం చేయడం మాత్రమే గాక, అతడు క్రైస్తవ్యాన్ని కూడ నిరాకరించాడు. సత్యాన్ని నిరాకరించ కోరుకున్నవానితో సంభాషణను పొడిగించడం ఎందుకు?

దేవుని అలక్ష్యం చేయడంతో అహజ్యా క్రిందికి జారిపడే విధానం ఆరంభమయ్యింది, అయితే చివరికి యెజెబెలు యొక్క ప్రభావంతో – అతడు దేవుని నిరాకరింపబూనినది నిస్సందేహం – అతనికి సహాయం కావలసి వచ్చినప్పుడు, తాను కోరుకున్న బయెల్జెబూబను దేవతతట్టు అతడు తిరిగాడు. అతని కార్యములు దేవునికి భయంకరమైన అవమానములు.

## దేవుని స్థానంలో వేరొకని ఉంచడం

అహజ్యా దేవుని అవమానపరచిన మూడవ విధానం దేవుని స్థానంలో బయలును నిలపడం. అహజ్యా దేవుని నిరాకరించాలనే నిర్ణయం వెనువెంట దేవునికి బదులు వేరు నిజముగాని దేవత లేక దేవతలను ఆ స్థానంలో నిలిపాడు. నిరాకరించడం, వేరొకని ఉంచడం అనేవి ఒకనాటి సంభవాలే అయ్యుండవచ్చు, రెండు కాకుండ అది ఒకే నిర్ణయమైయుండవచ్చు. ఏదియెలాగున్నా, అది సంభవించింది, అహజ్యా బయలుతట్టు ఎంతగా తిరిగాడంటే, యెహోవా యొక్క జోక్యం లేకుండగనే ఏలీయాను బంధించి నిజంగా చంపివేయగలననుకున్నాడు!

ఏలీయా సందేశంతో వర్తమానికులు అతని యొద్దకు తిరిగి వచ్చినప్పుడు, వారంత త్వరగా ఎలా తిరిగి రాగలిగారో తెలిసికోగోరాడు. వారిని ఒక మనిషి ఎదుర్కొని అహజ్యా చనిపోతాడనే సందేశంతో వెనుకకు పంపినట్టు వారతనికి తెలిపారు. అతడెవరో గుర్తించునట్టు, అతడెలా ఉంటాడో వెంటనే అహజ్యా తెలిసికో గోరాడు. ఒంటె రోమపు వస్త్రము ధరించుకొని రేగిన జుట్టు కలిగి గొంగళి వేసికొన్నవాడుగా ఏలీయా వర్ణింపబడగా,[4] అతడు ఏలీయా అని అహజ్యా గుర్తుపట్టాడు.

అప్పుడు అహజ్యా ఒక వింతైన పనిచేశాడు. ఏలీయాను బంధించడానికి తన సైనికులను పంపాడు! అతని బంధించి చంపాలని అహజ్యా తలంచియుంటాడని ఊహించడం న్యాయంగానే ఉంటుంది. యెహోవా శక్తిలేనివాడును, పనికిమాలిన దేవతయైయున్నట్టు మాత్రమే గాక బయలు ఆయనను మించినదైయున్నట్టును అహజ్యా నమ్మినట్టు మనం చూడగలం. దేవుని సేవకుని తేలికగా తుంచివేయవచ్చునని అతడు తలంచియుంటాడు. బయలుకు ఏ శక్తియులేదని, దేవుడు సర్వశక్తుడన్న సత్యంపట్ల అతని కండ్లు మూసికొనిపోయాయి. ఏలీయాను బంధింపకుండ ఆపడానికి యెహోవా అశక్తుడని అతడు నిజంగా భావించియుంటాడు!

ఏలీయా దేవుని నిజ ప్రవక్తయని సైనికులకు తెలుసు, హత్య చేయబడడానికి ఆ పరిశుద్ధుడగు మనిషిని అహజ్యా పట్టుకొని రమ్మని వారిని పంపాడు. దేవుడు ఇశ్రాయేలులో అత్యున్నతుడగు రాజనియు, ఏలీయా ఆయన చిత్తాన్ని జరిగించేవాడనియు వారెరుగుదురు. అందువలన, ఏలీయాను పట్టుకొన వెదకి అహజ్యానొద్దకు తీసికొని వచ్చుటలో, వారు సదాచారము కాని పనిలోను, దేవునికి గాఢమైన తిరుగుబాటులోను, మహా గొప్ప రాజ ద్రోహములోను నిమగ్నులైయున్నారు. దుష్టుడైన అహజ్యా ఆదేశాలకు లోబడడంలో వారు దేవునికి విరుద్ధంగా సందడియైన అవిధేయతలో ఉన్నారు.

ఈ సైనికులు ఏమి చేసి ఉండవలసింది? దీన్ని గూర్చిన వివాదం అక్కరలేదు. అతని ఆజ్ఞకు లోబడకుండ నిరాకరింపవలసియుండింది. అధికారులు సైనికులు ఒకేవిధంగా నేరుగా దేవుని ఆజ్ఞ క్రింద ఉన్నారు. వారికి యివ్వబడిన ఆజ్ఞలు దేవుని దృష్టిలో పాపభరితములైయుంటే, వారి నాయకుల యొక్కయు ఏలికల యొక్కయు ఆజ్ఞలకు లోబడడాన్ని ఎన్నడూ సమర్థించలేరు (అపొస్తలుల కార్యములు 5:29).

దృశ్యాన్ని చిత్రీకరించు: వారి మార్గంలో దేవుని బలీయమైన ఒక మనిషి సైన్యంచే రాజు యొక్క భటులు ఆపివేయబడ్డారు. సూర్యునిచే కమలిన రంగుగల ప్రవక్త – అతని యొద్ద చేతి కర్ర తప్ప మరేమియు ఉండదు. గొంగళి, తోలు దట్టికి మించిన ఆయుధాలుండవు. యాభై ఒక్క మంది బాగుగా తర్ఫీదుపొందిన సైనికులు అతని మీదికి వచ్చారు. అది పందెమేమీ కాదు.

ఏలీయా ప్రార్థించాడు, ఆకాశంనుండి అగ్ని దిగివచ్చి వారిని కాల్చివేసింది. సుడిగాలి వంటి అగ్ని దిగివచ్చి వారిని కాల్చివేసినట్టు జోసీఫస్ చెప్పాడు.[5] సైనికులు తిరిగి పరుగెత్తక ముందే యుద్ధం ముగిసిపోయింది. మరొక యాభై ఒక్క మంది పంపబడ్డారు. వారు కూడ సెకండుకు లోగానే కాల్చివేయబడ్డారు. కర్మెలు పర్వతంలో దిగి వచ్చిన అగ్నియే అటు ఎద్దులను యిటు సైనికులను దహించినట్టు అహజ్యా కనుగొన్నాడు.

ఇక్కడొక చిన్న గమనిక ఉంది: అహజ్యా యొక్క క్రూరత్వాన్ని చూడు. అతని హృదయ కాఠిన్యం తన తల్లికి సమానమైయుండి – ఏలీయాకు వ్యతిరేకంగా రెండవ మూడవ యాభై ఒక్క మందిని పంపడంలో కన్పిస్తుంది. ప్రవక్తకు తన్ను లోబరచుకొని తాను తప్పు చేసినట్టు అంగీకరించడానికి మారుగా తన సైనికుల మరణాన్ని ఆదేశించాడు. అతని అల్పకాల జీవితంలోనే, తన తండ్రిని మించిన నైతిక దుష్టత్వపు లోతైన స్థాయిలోనికి అతడు చేరుకున్నట్టు కన్పిస్తాడు.

ఏలీయా యొక్క పాత్రను కూడ గమనించు. దేవుని ఘనతను స్థిరపరచడానికిని, విగ్రహారాధనను అడ్డగించి దాన్ని శిక్షించడానికిని, ఇశ్రాయేలులో నమ్మకమైన శేషమును సజీవంగా నిలపడానికిని అతనిని పంపించాడు. లోకపు (శక్తులు) అధికారములన్ని ఏకమై దేవునియందలి నిజమైన భక్తిని (నిజ దేవుని భక్తిని) నశింపజేసి ఊపిరి తిరుగనీయ కుండ చేయ సమకట్టినప్పుడు, దేవుని న్యాయపు తీర్పును అమలు చేశాడు. ఇప్పుడు, దుష్టురాలైన యెజెబెలు కుమారుడైన అహజ్యా, ఆయన ప్రవక్తను బంధించి అతని చంపడానికి సైనికులను పంపడంవలన, యెహోవాపైకి తన బల ప్రయోగపు సవాలును విసిరాడు.

ఏ విధమైన ప్రయాస లేకుండగనే ఏలీయా వారికి తన్నుతాను అప్పగించుకొనడమా, లేక అతడు యెహోవా సేవకుడుగా నిలిచియుండడమా? మేలుకుగాని, కీడుకుగాని తనలో తన సొంతమైన ఏ శక్తియు లేనివాడతడు. అతడు కేవలం యెహోవాకు ప్రార్థన చేయగలడు. మరియు యెహోవా, తన జ్ఞానాతిశయములోను, పరిపూర్ణమైన మంచితనం లోను, ఉత్తమమని తనకు తోచినదాన్నిబట్టి ఆయన అతని ప్రార్థనను అంగీకరిస్తాడు లేక త్రోసివేస్తాడు. దేవుడు అతని ప్రార్థననంగీకరించాడంటే, ఫలితము దేవుని పనియై ఉంటుంది, ఏలీయాది కాదు.

మూడవ సైనిక దళం పంపబడింది, ముందు వచ్చిన రెండు గుంపులకు ఏమి జరిగిందో వారు వినియుంటారు. వీరి అధికారి ఏలీయా ఎదుట మోకాళ్లని కనికరం కొరకు వేడుకున్నాడు. నిజ దేవుడైన యెహోవాచే దేవతయే కాని బయలు సర్వనాశనం చేయబడింది. యుద్ధం ముగిసింది, ఫలితాలు కడపటిగా తీర్మానం చేయబడ్డాయి.

దేవుని దూత ఒకడు ప్రత్యక్షమై తానేమి చేయాలో ఏలీయాకు తెలిపాడు (2 రాజులు 1:15). ఏలీయా ఏ సందేహంగాని, భయముగాని, వ్యక్తిగతమైన తన క్షేమానికి అనవసరమైన శ్రద్ధగాని చూపలేదు. ఎందుకంటె తనకు ఏ హానియు కలుగదని అతనికి అభయమియ్యబడింది. అతడు పర్వతంనుండి క్రిందికి దిగివచ్చి అహజ్యా రాజనగరునకు సైనికులతో కూడ వెళ్లాడు.

రాజు యెదుట ఏలీయా ధైర్యంగా దేవుని తీర్పును ప్రకటించుతూ, అతడు చస్తాడని, కనికరమేదియు చూపబడదని తెలిపాడు.

> "అతడు వచ్చి రాజును చూచి, 'విచారణచేయుటకు ఇశ్రాయేలువారిమధ్య దేవుడన్నవాడు లేడనుకొని నీవు ఎక్రోను దేవతయగు బయెల్జెబూబునొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే; నీ వెక్కిన మంచముమీదనుండి దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు' అని చెప్పెను" (2 రాజులు 1:16).

సాధ్యమైనంత బహు స్పష్టమైన మాటలలో – అతని అంతం వచ్చిందనియు – తాను పరుండిన పడకనుండి ఎన్నడూ దిగి రాడనియు ఏలీయా చెప్పాడు. దేవత కాని ఎక్రోనునొద్ద విచారణ చేయడంవలన అతడు యెహోవాను అవమానపరచినందున, అతడు తప్పక మరణిస్తాడు.

దేవుని మార్చడమనే ఐడియా దుర్మార్గపు భావనయైయుంది. ఆలాటి కార్యం జరిగించడానికి అహజ్యా దుష్టత్వంచే సంపూర్ణంగా మోసపరచబడియుండాలి.

దేవుని సింహాసనం మీదనుండి దింపి ఆయన స్థానంలో అబద్ధపు దేవతను ఉంచుకున్న నేరం నేడు జరగడానికి అవకాశముందా? అవును, నిజంగానే. మానవతా వాదంతో నరుడు ఏమి చేశాడో అదే దీనికి ఉదాహరణయైయుంది. దేవుని గూర్చిన సత్యం ప్రక్కకు నెట్టివేయబడింది. దేవునిగూర్చిన ఆలోచన తిరిగి రావడాన్ని నిరాకరించి కుప్పలో పడవేశారు. మానవజ్ఞానం, బలం, సాధనలు అంగీకరించబడ్డాయి, దేవుని స్థానంలో అవి నిలపబడ్డాయి.

ఈ గ్రహము మీదనున్న ప్రాణాన్ని గూర్చి ఏమియు ఎరుగని వ్యక్తి తటాలున భూమిమీదికి తేబడి మనం ఎలా జీవిస్తున్నామో చూపబడినట్టయితే, దేవునియందలి మన విశ్వాసానికి ఏ రుజువులు చూడడని ఏదో ఒక వ్యక్తి అన్నాడు. మన టి.వి. ప్రోగ్రాములను, మన రాజకీయ ఉపన్యాసాలను, మన సాధారణమైన సంభాషణలను అతడు స్క్యాన్ చేస్తుండగా, దేవునిగూర్చి ఏ సంగతియు చూడడు, వినడు. అయితే అది నిజమా? అది కావచ్చు. ఆగి ఆలోచించు, మనం దేవుని స్థానంలో మరి దేనినైనా నిలిపామా? అహజ్యా అలా చేశాడు, దాని ఫలితము విపత్కరం. మనం కూడ అలా చేయవచ్చు, అప్పుడు ఫలితాలు అవే వస్తాయి.

# ముగింపు

అహజ్యాను మనం గుర్తుచేసికొంటుండగా, అతని పతనం యొక్క అంచలను మనం మరచిపోకూడదు – దేవుని అలక్ష్యం చేయడం, దేవుని ఉపేక్షించడం, దేవుని తొలిగించి ఆయన స్థానంలో వేరొకని ఉంచడం. బయలు దేవతారాధనకు అతడు రాత్రికి రాత్రే రాలేదు. అయితే ఎట్టకేలకు దానియందు సంపూర్ణ భక్తితో అక్కడికి చేరుకున్నాడు. కల్పనా కథను సత్యం లయపరచుతుందని, దేవుని సార్వభౌమత్వము యినుమంతటి గట్టి నిజమని, నరుడు దాన్ని మార్చజాలడు గనుక దాన్ని అలక్ష్యం చేయకూడదని కష్టమైన మార్గంలో అతడు కనుగొన్నాడు.

మేడ గదిలోనుండి పడిపోడానికి ఫలితంగా అహజ్యా చనిపోవడం మాత్రమే గాక, అతని మరణము తన జీవితంపైన దేవుని తీర్పువలన వచ్చినదైయుంది. చివరిగా అతడు ఏలీయాను చూడడం తటస్థించింది. నిజంగా ఏలీయా అతనికి సహాయం చేసియుండేవాడే. కాని ఆ ఏలీయాయే దేవుని యొద్దనుండి మరణ దండనను ప్రకటించాడు. తన జీవితంలో గాని (నిత్యత్వంలోగాని) మరెన్నడు అహజ్యాచే చూడబడక ఉండునట్లు ఏలీయా అతని పడక గదిలోనుండి వెడలిపోయాడు. అహజ్యాకు అవకాశాలు వచ్చాయి, కాని అతడు వాటిని పారవేసికొన్నాడు. తన అవకాశాలను అతడు పారవేసికొన్నప్పుడు, అతడు తన ఆత్మను కూడా పడవేసికొన్నాడు.

> ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట ప్రకారము అతడు చనిపోయెను. అతనికి కుమారుడు లేనందున యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి మారుగా రాజాయెను. అహజ్యా చేసిన యితర కార్యములనుగూర్చి ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది (2 రాజులు 1:17, 18).

తన సింహాసనానికి వారసుడగునట్లు అహజ్యాకు భౌతికమైన కుమారుడు లేనందున, అతని సహోదరుడైన యెహోరాము అతనివెంట సింహాసనమునకు వచ్చాడు. ఏది యెలాగున్నా, అహజ్యా మరొక కుమారుని అంటే, అలంకారపు కుమారుని లోకానికి యిచ్చాడు: నిజ దేవుడు కాని మతం, వ్యభిచారం, అవినీతి, క్రూరత్వం, సోదె అనేవి దుఃఖము, బాధ, తీర్పు, మరణము అనేవాటిని నెమ్మదిగా తెస్తాయి. ఇది అతడు లోకానికి విడిచిపెట్టిన భయంకరమైన ఆస్తి.

ఒకతను యిలా అన్నాడు, "దేవుని చట్టాలను నీవు పగులగొట్టలేవు (విరవలేవు) వాటికి వ్యతిరేకంగా నిన్ను నీవే విరుగగొట్టుకొనవచ్చు." వాస్తవాలు కఠినంగా ఉంటాయి. అవి ఊరకనే పోవు. మనం వాటిని గుర్తించి వాటి క్రమంలో మన జీవితాలను మనం మల్చుకొన్నట్టయితే, దేవుడు ఉద్దేశించిన సంతోషాన్ని, ఆనందాన్ని పొందుతాం. మనం వాటిని గుర్తించ నిరాకరించితే, వాటికి వ్యతిరేకంగా మన జీవితాలను మనం నాశనం చేసికొంటాం. మనం అహజ్యా ఫిలాసఫీతో నడుస్తామా? లేక అతని తప్పులలోనుండి నేర్చుకుంటామా?

## నేర్చుకొనవలసిన పాఠం:
## పాపమువలన ఎవడును జయాన్ని పొందనేరడు.

---

సూచనలు

[1]మేషా మోయాబు రాతిపై యిలా చెప్పాడు, “ఒమ్రీ ఇశ్రాయేలు రాజు, అతడు మోయాబును అనేక దినాలు బాధించాడు, ఎందుకంటె కెమోషే తన దేశంపైన కోపగించుకున్నాడు. మరియు అతని కుమారుడు అతని వెనువెంట వచ్చాడు; అతడు కూడా యిలా అన్నాడు: ‘నేను మోయాబును బాధిస్తాను.’ నా దినాల్లో అతడిలా మాట్లాడాడు. నా సంతోషాన్ని అతని మీదను, అతని యింటిమీదను చూచాను, మరియు శాశ్వతమైన నాశనంతో ఇశ్రాయేలు నశించును. ఇప్పుడు మెడెబ దేశమంతటిని ఒమ్రీ స్వాధీనపరచుకొన్నాడు. అతని దినాల్లోను అతని కుమారుని సగం దినాల్లోను, నలభై సంవత్సరాలు అందులో నివసించాడు; కాని నా దినాల్లో దాన్ని కెమోషుకు పునరుద్ధరించాడు …” (John D. Davis, *Davis Dictionary of the Bible* [Nashville, Tenn.: The Varsity Company, 1973], 530). [2]“తన యింటిపైనుండి దిగి వచ్చుచుండగా, అహజ్యా దానినుండి క్రిందికి పడిపోవడం తటస్థించింది. మరియు అతని వ్యాధిలో, ఎక్రోను దేవతయైన ఈగనొద్దకు పంపాడు, ఎందుకంటె అది ఆ దేవత పేరు, బాగుపడతానా అని విచారించడానికి: అయితే హెబ్రీయుల దేవుడు ప్రవక్తయైన ఏలీయాకు ప్రత్యక్షమై, పంపబడిన వర్తమానికులను కలిసికొని ఆజ్ఞాపించి, ఇశ్రాయేలు ప్రజలకు సొంత దేవుడు లేడా, తన బాగుపడడాన్ని గూర్చి పరాయి దేవత యొద్ద విచారింప పని ఏముంది? అని అడగడానికి పంపాడు” (Josephus *Antiquities of the Jews* 9.2.1). [3]క్రీస్తు ప్రభువు సమయానికి, ఈ దేవత, బయెల్జెబూబు, సాతానుకు సింబల్‌గా రూపొందింది (మత్తయి 12:24). [4]ఆలాటి వస్త్రం తరువాత వచ్చిన ప్రవక్తలచే ధరింపబడినట్టుంది (జెకర్యా 13:4; మత్తయి 3:4) వారి వృత్తికి అది గురుతైనట్టు భావింపబడింది. [5]“[అహజ్యాచే పంపబడిన అధికారితో] ఏలీయా యిలా అన్నాడు, ‘నేను నిజమైన ప్రవక్తనని ట్రయల్ కావాలా, నీవును నీతోపాటు నీ సైనికులును నాశనమగునట్లు ఆకాశమునుండి అగ్ని దిగి వచ్చునట్లు ప్రార్థిస్తాను.’ గనుక అతడు ప్రార్థించాడు, అగ్ని యొక్క సుడిగాలి పడి, ఆ అధికారిని అతనితో కూడ ఉన్నవారిని నాశనం చేసింది” (Josephus *Antiquities of the Jews* 9.2.1).